# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 10 ఏప్రిల్ , 2026 | పేజీలు : 07





సమ్మెను అణచివేయడం కాదు.. చర్చలతో పరిష్కారం కావాలి

# తాగునీటి సరఫరాకు ప్రణాళికలు

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా త్రాగునీటి సరఫరా పెంచేందుకు సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మునుగోడు క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు, స్థానిక నాయకులు, చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీల అధికారులతో త్రాగునీటి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి కేటాయింపులు చేయకపోవడంతో ప్రస్తుతం డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోతుందని పేర్కొన్నారు.నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 46.51 ఎంఎల్‌డీ నీటి అవసరం ఉండగా,కేవలం 27.8 ఎంఎల్‌డీ మాత్రమే సరఫరా అవుతోందని అధికారులు వివరించారు.ఈలోటును పూడ్చేందుకు బల్క్ సప్లై పెంపు,మోటార్ల సామర్థ్య వృద్ధి,ఓవర్ హెడ్ ట్యాంకులు మరియు డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ విస్తరణపై అంచనాలు రూపొందించాలని అధికారులకు ఆదేశించారు.ఫ్లో మీటర్ల వినియోగంతో నీటి వృథాను తగ్గించి, పంపులు, ట్యాంకుల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. వేసవిలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.చౌటుప్పల్ వంటి పట్టణాల్లో అధికారిక లెక్కల కంటే జనాభా ఎక్కువగా పెరిగిందని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ జిల్లా అధికారులు, ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లు, చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

### చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలి : విప్ వీరేశం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అంగన్వాడీ టీచర్లకు సూచించారు.గురువారం పట్టణంలోని గీతా మందిరంలో నియోజకవర్గ అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు అదేవిధంగా ప్రీ స్కూల్ చిన్నారులకు యూనిఫామ్ ఈనెల తొమ్మిది నుండి 23 వరకు జరిగే పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరివాడు టీచర్లు తమ అందజేసిన స్మార్ట్ ఫోన్ల తో చిన్నారులకు సంబంధించిన ప్రతి అంశాన్ని నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో వారికి మేలు జరుగుతుందన్నారు.ప్రతిరోజు కేంద్రాలకు చిన్నారులు గర్భిణీలు,బాలింతలు వచ్చే విధంగా చూడాలన్నారు. వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు,సిడిపివోలు ఆస్రా అంజుమ్,లావణ్య,సమీరా,ఎంపీడీవో జె .వెంకటేశ్వరరావు,ఎంఈఓ మేక నాగయ్య,సూపర్వైజర్లు సునీత,భవాని,కళావతి,అంజమ్మ పాల్గొన్నారు.



## వేసవిలో చల్లని ఆరోగ్యం మట్టికుండ నీరే అసలైన వరం!

**ప్రజాపక్షం/నాంపల్లి:** వేసవి ఎండలు మండిపోతుండగా శరీరాన్ని చల్లబరుచుకోవడానికి ప్రజలు ఎన్నో మార్గాలు అన్వేషిస్తున్నారు.ఫ్రిజ్‌లు, కూలర్లు అందుబాటులో ఉన్నా పూర్వీకుల కాలం నుంచి వస్తున్న మట్టి కుండ నీరు మాత్రం ఇప్పటికీ తన ప్రత్యేకతను కోల్పోలేదు.సహజసిద్ధమైన చల్లదనం, ఆరోగ్య ప్రయోజనాలతో మట్టికుండ నీరు ఈ వేసవిలో నిజమైన వరప్రదాయినిగా నిలుస్తోంది. మట్టికుండలో నిల్వ చేసే నీరు కేవలం దాహాన్ని తీర్చడమే కాదు,శరీరానికి అవసరమైన సహజ ఖనిజాలను కూడా అందిస్తుంది. మట్టిలోని సూక్ష్మ రంధ్రాల ద్వారా నీరు స్వల్పంగా ఆవిరై సహజంగా చల్లబడుతుంది. ఈ ప్రక్రియ వల్ల నీరు అధికంగా చల్లబడకుండా,శరీరానికి అనుకూలమైన ఉష్ణోగ్రతలోనే ఉంటుంది.వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం,ఫ్రిజ్‌లోని నీరు ఎక్కువగా చల్లగా ఉండడం వల్ల గొంతు సమస్యలు,జలుబు,దగ్గు వంటి ఇబ్బందులు కలగవచ్చు.అయితే మట్టికుండ నీరు గొంతుకు హాయిని కలిగిస్తూ ఇలాంటి సమస్యల నుంచి రక్షిస్తుంది.ముఖ్యంగా అస్తమా వంటి సమస్యలతో బాధపడే వారికి ఇది మరింత ప్రయోజనకరం.

## విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే మరమ్మతులు పూర్తి చేయాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**పజాపక్షం/నల్లగొండ టౌన్ :** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో పాఠశాలల్లో జరుగుతున్న సివిల్ పనులు, మరమ్మతులపై ఆయన సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని పాఠశాలల్లో అన్ని అవసరాలను గుర్తించి పనులు చేపట్టాలని సూచించారు.ఈపనులను సీఎస్ఆర్ నిధుల ద్వారా వివిధ కంపెనీల సహకారంతో చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు.మైనారిటీ హాస్టళ్లు,పీఆర్ విభాగ భవనాలు, పాఠశాలల్లో డోర్లు, ఫ్లోరింగ్,డ్యూయల్ డెస్క్ బెంచీలు వంటి సదుపాయాలను కూడా మరమ్మతు చేయాలని చెప్పారు. అలాగే మెడికల్ కాలేజీ, జనరల్ హాస్పిటల్‌లో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయని ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు వెంటనే సరిచేయాలని, అవసరమైన చోట సోలార్ హీటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆరోగ్య సంస్థల్లో ఉన్న అన్ని మరమ్మతు పనులను రెండు నెలల్లోపు పూర్తి చేసి, కొత్త విద్యా సంవత్సరానికి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈసమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డీఈఓ బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, మైనారిటీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, పరిశ్రమల మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రేసా చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్(ట్రేసా) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించి మాట్లాడారు. వేసవికాలంలో కార్యాలయానికి వచ్చే ప్రజలు దాహార్తికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను చలివేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షురాలు హేమలత, డిప్యూటీ తహసీల్దార్ చాంద్ పాషా, అబ్బాస్, జమాల్, అఫ్రోజ్, బిందు, ఉమేరా, రవి, రేణుక, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం మహా పుణ్యదానం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపే మరో సేవా కార్యక్రమం నల్గొండలో చోటుచేసుకుంది. పట్టణంలోని రవీంద్రనగర్‌కు చెందిన 78 ఏళ్ల ఉల్లి సైదమ్మ మరణించగా,ఆమె కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. సైదమ్మకన్నుమూసిన అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ డైమండ్ క్లబ్ సభ్యుడు మురారిశెట్టి నవీన్ కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యత వివరించారు.



## దేవాలయ నిర్మాణానికి తనవంతు సహకారం

**ప్రజాపక్షం/చివ్వెంల :** నూతన దేవాలయ నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాచ్యనాయక్ తండ గ్రామంలో శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, నాయకులు ధరావత్ రవి నాయక్, గండికోట లక్ష్మ య్య, గోపాల్‌రెడ్డి, పిల్లల రమేష్ నాయుడు, జ్యోతి కరుణాకర్, శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు స్మార్ట్ ఫోన్లు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను సులభతరం చేయడానికి స్మార్ట్‌ఫోన్లు అవసరమని సిడిపిఓ పారిజాతం అన్నారు. చింతలపాలెం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల డిజిటల్ సేవలను బలోపేతం చేయడానికి కోదాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పారిజాతం, చింతలపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ సరిత ఆధ్వర్యంలో గురువారం ఐసిడిఎస్ కోదాడ కార్యాలయం నందు అంగన్‌వాడీ టీచర్లకు శామ్‌సంగ్ గెలాక్సి 5జి, ఏ06 స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ అధికారి ఫరీద్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా మహేష్ చారి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బిసి విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పోలోజు మహేష్ చారిని నియమిస్తూ గురువారం హైదరాబాద్‌లోని బిసి సంఘం కార్యాలయంలో ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోలోజు మహేష్ చారి మాట్లాడుతూ జిల్లాలో బిసి సంఘ బలోపేతానికి కృషి చేస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. నా నియామకానికి సహకరించిన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్‌కు, రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ల సతీష్, జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చివరాల సీతారామయ్య చారికి కృతజ్ఞతలు తెలిపారు.



## మట్టి దందాకు ఎస్ఆర్ఎస్‌పి కాల్వను వదలని అక్రమార్కులు



**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రంలోని ఎస్ఆర్ఎస్‌పి కాల్వను అక్రమార్కులు వదలకుండా అక్రమంగా తొవ్వి మట్టి దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మండల కేంద్రంలో ఈ తంతు కొనసాగుతున్నా ఏ అధికారి పట్టించుకోకపోవడం శోచనీయం. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జలయజ్ఞం పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల భూములకు సాగునీరు అందించే లక్ష్యంతో కాల్వల కోసం రైతుల వద్ద నుండి భూమిని సేకరించి వారికి నష్టపరిహారం చెల్లించి కాల్వలను పూర్తి చేశారు. కానీ కొంత మంది కాల్వ వెంట ఉన్న భూములను మళ్ళీ ఆక్రమణ చేసి అక్రమ మట్టి దందాకు పూనుకుంటున్నారు. కిలోమీటర్ల మేర సుమారు 3 నుంచి 5 మీటర్ల లోతు వరకు తొవ్వకాలు జరిపి 36ఎల్ నుంచి లింక్ పిల్ల కాల్వ 14ఎల్ ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ పూర్తిగా ధ్వంసం చేస్తున్నా అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదు. కాల్వకు అడ్డంగా నిర్మించిన చిన్న చిన్న చెక్‌డ్యాంలను ధ్వంసం చేసి మరి అక్రమంగా మట్టిని వ్యాపారం చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకొని కాల్వను పరిరక్షించాలని రైతులు వేడుకుంటున్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బాలునాయక్



**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి గురువారం బాలునాయక్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన పంటను ఎక్కడికో తీసుకవెళ్ళాల్సిన అవసరం లేకుండా వారి గ్రామాల్లోనే కొనుగోలు సౌకర్యం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందించారు. ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధికారులు ప్రజాప్రతిధులతో కలసి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో మంచి నీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని బాలునాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, తహసీల్దార్ వజయలక్ష్మీ , ఎంపిడిఒ సుజాత, సిడిపిఒ సక్కుబాయ్, ఎంపిఒ ఇందుజ, ఎంఎఒ శ్రావణకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

## రైతాంగానికి కష్టం రానివ్వం: ఎమ్మెల్యే వీరేశం




ఫోటోరైటప్: అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎంఎల్ఏ వీరేశం(09సిటిఎల్01)

ప్రజాపక్షం/చిట్యాల: రాష్ట్రంలో రైతాంగానికి కష్టం రానివ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనేక రైతు సంక్షేమ పథకాలతో ముందుకెలుతున్నారని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన గురువారం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మండలంలోని 11 గ్రామాల రైతులు అనేక సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులను తొలగిస్తూ ఆయా గ్రామాలను చిట్యాల మార్కెట్ పరిధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో స్థానిక మార్కెట్ మరింత లాభాల బాటన పడుతుందన్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం మార్కెట్ కార్యాలయం కోసం రూ. 1 కోటి, సిసి రోడ్ల నిర్మాణాల కోసం రూ. 65 లక్షల అంచనాలతో పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందరి గీతరమేష్ , మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మార్కెట్ మేనేజర్ జానయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చినమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరించేలా అవగాహన కల్పించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులను ఎస్‌పి కె. నరసింహ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పునరుద్ధరణ, ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్నటువంటి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాట్లకు సంబంధించి కొత్త బస్టాండ్ వద్ద సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. బస్టాండ్ ప్రాంగణంలో రహదారులపై ఉన్న ట్రాఫిక్ రద్దీని, రోడ్ల వెంబడి నిర్వహిస్తున్న వ్యాపార సముదాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాట్ల పనులను వేగంగా పూర్తి చేయాలని, మున్సిపల్ శాఖ అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాహనదారులకు ముందస్తుగా అప్రమత్తం చేయాలన్నారు. ఆర్‌టిసి అధికారులను సంప్రదించి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద ఆర్‌టిసి బస్సుల రాకపోకలు, మార్గాలను సులభతరం చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి పోలీసు సిబ్బందిని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్నకుమార్, ఇన్‌స్పెక్టర్ వెంక



## నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్య నేటి తరాలకు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్య నేటి తరాలకు అందించాల్సిన అవసరం అధ్యాపకులపై ఉందని ప్రొఫెసర్, తెలంగాణ ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఇటికాల పురుషోత్తం అన్నారు. స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం నేతృత్వంలో జరుగుతున్న బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్ అనే వర్క్ షాప్‌లు రెండు రోజుల పాటు అధ్యాపకులకు శిక్షణ తరగతులు నిర్వహించగా గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. స్టాటిస్టిక్స్ వంటి కఠినతరమైన సబ్జెక్ట్‌ను విద్యార్ధికి సులభంగా అర్ధమయ్యేలా బోధించడం ఉపాధ్యాయుల కర్తవ్యమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, గుమ్మడి నరేష్, సుజిత్ కుమార్ మిశ్రా, రామకృష్ణ, పురుషోత్తం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఐ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎఫ్‌సీఐ హమాలీ వర్కర్స్ యూనియన్ నాన్ డీపీఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమయ్య తెలిపారు. గురువారం స్థానిక ఎఫ్‌సీఐ గెస్ట్ హౌస్‌లో జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ కృషి చేస్తుందన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేసి సాధించుకోవాలన్నారు. అనంతరం ఐఎన్‌టీయూసీ హమాలీ వర్కర్స్ యూనియన్ ఎఫ్‌సీఐ నాన్ డీపీఎస్ మిర్యాలగూడ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అధ్యక్షులుగా జి.విజయ్, ఉపాధ్యక్షులుగా డి.రాందాసు, ప్రధాన కార్యదర్శిగా ఎం.పాండు, కార్యదర్శిగా కె.సైదులు, కోశాధికారిగా ఎం.బాలాజీ, సహాయ కార్యదర్శిగా డి.రమేష్, ప్రచార కార్యదర్శిగా ఎం.నాగును ఎన్నుకోగా గౌరవ సలహాదారుడిగా సోమయ్య, ముఖ్య సలహాదారుగా సజ్జల రవీందర్‌రెడ్డి, సలహాదారుగా పరికె వెంకేశ్వర్లు, సునీత భీమ్లానాయక్‌లు వ్యవహరించారు.

## ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మునగాల:** ఉపాధి హామీ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వేమూరి సత్యనారాయణ కోరారు. మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో 2026/27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే ఉపాధి హామీ పనులకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు మేట్లు తగు సూచనలు చేస్తూ ఈ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జరిగే ఈ కార్యక్రమాన్ని జాబ్‌కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులు ఈ ఆర్థిక సంవత్సరంలోఓ 125 రోజుల పాటు పని దినాలు ఉపయోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ముత్తయ్య, ఉపాధి హామీ మేట్లు, కూలీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని గారకుంటతండా చెందిన గుగులోతు లాలునాయక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా గురువారం బిఆర్ఎస్ నాయకులు ఆయనను స్వగృహంలో పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుగులోతు నీలా హేమ్లానాయక్, సందీప్‌నాయక్, బాలునాయక్, నరేందర్‌నాయక్, కోటయ్య నాయక్, నాగరాజు నాయక్ పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య రక్షణే... పోషణ మాస లక్ష్యం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రభుత్వం పిల్లల్లో పోషకాహారం లోపాన్ని నివారించాలని, పిల్లలను ఆరోగ్యకరంగా ఉంచాలనే సంకల్పంతోనే ప్రతి సంవత్సరం పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి.రేవతి అన్నారు. హుజూర్‌నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో లిఖిత అదేశాల మేరకు మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో మూడు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన బ్లాక్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## కంటి సమస్యతో బాధపడొద్దు

**ప్రజాపక్షం/చండూరుః** ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడొద్దు అనే ఆలోచనతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్నారని పుల్లెంల సర్పంచ్ ముక్కాంల వెంకన్న అన్నారు. గురువారం పుల్లెంల గ్రామానికి చెందిన పలువురికి కంటి అద్దాలను సర్పంచ్ ముక్కాంల వెంకన్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డగోని చంద్రశేఖర్‌తో కలిసి కళ్లజోళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సీత యాదయ్య, వడడ్గోని రాఘవేంద్ర, మందడి శంకర్‌రెడ్డి, ఇరిగి వెంకన్న, రాసాల వెంకన్న, భూతరాజు బాలరాజ్ పాల్గొన్నారు.



# ప్రైవేట్ క్లినిక్‌ను పరిశీలించిన ప్రభుత్వ వైద్యాధికారి



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలో ఇటీవల వైద్యం వికటించి అనంతుల శ్రీశైలం మృతి చెందిన సంఘటనపై గురువారం స్థానిక ప్రాథమిక వైద్యశాల డాక్టర్ రవీందర్ ఘటనకు కారణమైన ప్రైవేట్ వైద్యుడు మండవ శ్రీనివాస్ క్లిన్‌ను సందర్శించి విచారణ చేశారు. ఈనెల 5వ తేదీన మండల కేంద్రానికి చెందిన అనంతుల శ్రీశైలం కడుపు ఉబ్బరం, చాతి నొప్పి, కడుపునొప్పి ఉన్నదని ఆర్ఎంపి శ్రీనివాస్‌కు ఫోన్ ద్వారా తెలపగా, దీంతో అర్ఎంపి శ్రీనివాస్ శ్రీశైలం నివాసానికి వెళ్లి న్యూరోకైండో, ఒమికాండ్, ఫ్యాన్‌టాప్, హెవిల్ 1 సిసితో పాటు ఆర్ఎల్ సెలైన్ బాటిల్ పెట్టి వైద్యం నిర్వహిస్తుండగా శ్రీశైలం అపస్మారక స్థితిలోకి వెళ్లి వెంటనే మృతి చెందాడు. ఈ విషయమై ఆర్ఎంపి చేసిన వైద్యం వికటించి శ్రీశైలం మృతి చెందారని బంధుమిత్రులు ఆరోపిస్తూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్రీశైలం మృతదేహన్ని శవపరీక్ష నిమిత్తం కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ విచారణ నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేయనున్నట్లు గురువారం డాక్టర్ రవీందర్ విలేకరులకు తెలిపారు.

## సాంద్ర దాణా మిశ్రమంలో గొర్రెల పెంపకం లాభసాటి



**ప్రజాపక్షం/కోదాడ:** గొర్రెల పెంపకంలో లాభాలను పెంచే దిశగా సాంద్రదాణ మిశ్రమం వినియోగాన్ని కోదాడకు చెందిన గొర్రెపోతుల వ్యాపారి ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. గతంలో ఇతర రాష్ట్రాల నంచి గొర్రెలను కొనుగోలు చేసి అమ్మకాలు నిర్వహించగా లాభాలు తక్కువగా ఉండటంతో పోతు పిల్లలను కొనుగోలు చేసి కొన్ని నెలలు పెంచి అమ్మితే అధిక లాభాలు సాధ్యమని నిర్ణయించుకున్నారు. బక్రీద్ పండుగ డిమాండ్ దృష్ట్యా వేయి గొర్రెలను కొనుగోలు చేసి పంట కోసిన పొలాల్లో మేపుతున్నాడు. పచ్చిక లేక కారణంగా అశించిన బరువు రాకపోవడంతో ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్యను సంప్రదించాడు. ఆయన సూచనల మేరకు రోజుకు తగిన పచ్చిగడ్డి అందించడంతో పాటు స్థానికంగా లభించే మొక్కజొన్న, జొన్న, సజ్జలు, తవుడు, శనగచెక్క, పత్తిచెక్క, ఖనిజ లవణాలు తదితర దినుసులతో సాంద్ర దాణమిశ్రమం తయారు చేసి రోజుకు 100150 గ్రాముల చొప్పున గొర్రెలకు అందిస్తున్నారు. ఈ మిశ్రమ దాణ వాడకం ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే గొర్రెల బరువు పెరిగి చురుకుదనం పెరిగినట్లు క్షేత్రస్థాయిలో గుర్తించామని తెలిపారు. స్వయంగా దాణా తయారు చేసుకోవడం వల్ల ఖర్చు తగ్గడంతో పాటు నాణ్యత మెరుగుపడుతుందని చెప్పారు. తక్కువ సమయంలో అధిక బరువుతో మంచి లాభాలు పొందవచ్చని, చిన్న స్థాయిలోనైనా రైతులు ఈ విధానాన్ని అనుసరించాలని సూచించారు.

## వాయిలసింగారం రిజర్వాయర్ నుండి అక్రమంగా నీళ్ల తొలగింపు



### పట్టించుకొని ఎన్ఎస్‌పి అధికారులు

**ప్రజాపక్షం/అనంతగిరి:** అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామ రిజర్వాయర్ నుండి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు చెరువు కట్ట, అలుగు వద్ద నిర్మించినటువంటి షట్టర్లు సుమారు ఐదు అడుగుల మేర పైకిలేపి రిజర్వాయర్ నుండి అక్రమంగా నీరు బయటకు వదులుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ చెరువుకట్ట సామార్థ్యం సుమారు 14 అడుగులుగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు 4 అడుగుల నీరు కిందకు వదిలారు. ఈ చెరువులో నీరు ఉండటం వల్ల సుమారు 15 నుండి 20 గ్రామాల వారికి ఎండ కాలం భూగర్భజలాలు నీటి కొరత లేకుండా ఉంటుందని,కాని కొంతమంది నీటిని అక్రమంగా కిందకు వదలడం వల్ల చెరువు మొత్తం ఖాళీ అయ్యే పరిస్థితి దాపురించింది. ఇలా జరిగితే ఎండకాలంలో పశువులకు , గ్రామాల వారికి బావుల్లో నీరు లేక నీటి సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా సంబంధిత ఎన్ఎస్‌పి అధికారులు వెంటనే మేల్కొని వాయిలసింగారం ఊర చెరువుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అక్రమంగా నీటిని తొలగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** ఈనెల 14న నేరేడుచర్లలో జరిగే బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి కన్వీనర్ రాపోలు నవీన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలో అంబేద్కర్ జయంతి సభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న తహసిల్దార్ కార్యాలయం నుండి గుర్రెపు బగ్గిపై అంబేద్కర్ వేషాదారణలో ఉన్న కళాకారుడితో కూడిన వందలాది వాహనాలతో భారీ ర్యాలీ, కోలాట దళాలు, డప్పులు దళాలు, ఎన్‌సిసి విద్యార్థుల ప్రదర్శనలు, సన్నాయి మేళాలు విచిత్ర వేషదారణలతో నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయులు, ఉద్యోగ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి నాయకులు దూళిపాళ ధనుంజయనాయుడు, సతీష్, నాగరాజు, నాగేందర్, సైదులు, నాగార్జున, వెంకట్, సురేష్ బాబు, నరహరి, నవీన్ పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణానికి చెందిన పగడాల పల్లవి మొదటి కాన్పులో నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సాధారణ ప్రసవమై మూడున్నర కేజీల పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని వైద్యాధికారి పున్నా నాగిని తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉంటూ గర్భిణీలకు సాధారణ ప్రసవాలు చేయడానికి 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి మా సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. భార్యభర్తలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా ఉండి ప్రభుత్వ ఆసుపత్రులపై వారి కున్న నమ్మకమేనని పలువురు కొనియాడారు. ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## 43వ వార్డులో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని సీతారాంపురం 43వ వార్డులోని ప్రజలకు వార్డు కౌన్సిలర్ షబానా అయూబ్ సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు వార్డులోని 145 మందికి షుగర్, బీపీ, జ్వరం, ఒళ్లు నొప్పులు, ఇతర అనారోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జానకిరాములు, ఏఎన్ఎం శోభారాణి, ఆశా వర్కర్ వసంత, నాయకులు వాసా శివ, చిలుక విజయ్, ఫక్రొద్దిన్, జంగయ్య, హాసన్, సురేష్, ప్రదీప్, పద్మ, అలివేలు, షబానా, సమ్రీన్, నాగమణి, పర్వీన్‌బేగం, సాజిదాబేగం తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ కవర్లు అందజేత



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం నేరేడుచర్ల, దిర్శించర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సర్టిఫికెట్ కవర్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ఎల్. శ్రీనివాస రావు, కళాశాల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పూలే జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 11న నిర్వహించే మహాత్మ జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని బీసీ జేఏసీ నాయకులు కోల సైదులు అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహుజన బతుకుల్లో వెలుగులు నింపిన పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. 11న పట్టణంలో నూతనంగా ఎన్నికైన బీసీ సామాజిక వర్గానికి చెందిన చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, పున్నా రాములు, పిల్లమర్రి రవికుమార్, సింగు రాంబాబు, చందు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎన్ఎస్‌యుఐ 56వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడి త్యాల నరేందర్ గుప్తా, పిఏసిఎస్ మాజీ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం




**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ అన్నారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని మనఊరు మనబడి అనే నినాదంతో పలువురు విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలో నూతన ప్రవేశాలు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, వార్డు సభ్యులు నేరటి మానస సురేష్ యాదవ్, వనం అండాలు యాదగిరి, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముసుకు వెంకటరెడ్డి, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## చరవాణీల పంపిణీ



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రభుత్వ విప్ నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం నకిరేకల్‌లో అంగన్వాడీ టీచర్లకి మొబైల్ ఫోన్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు గర్భిణీ బాలింతలు మరియు పిల్లలకు అందించే సేవలు మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి ఉపయోగపడతా యన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని గూడూరు గ్రామంలో గురువారం జాతీయ ఉపాధి హామీ నిధులతో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి గ్రామ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జానా సత్యనారాయణ, యాదాద్రి భువనగిరి జిల్లా అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నజీర్ ఉన్నారు.



# ప్రభుత్వ విద్యలో సమూల మార్పులు అవసరం

**ప్రజాపక్షం/మునుగోడు:** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు అవసరమని, విద్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.మండలంలోని పులిపలుపుల గ్రామ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బడి గుడితో సమానమని,గ్రామస్తులందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా గతంలో ఇచ్చిన నగదు బహుమతులను ఈ ఏడాది పెంచుతున్నట్లు తెలిపారు.



ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు అందజేస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,తహసీల్దార్ నరేష్,ఎంఈఓమల్లేశం,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మెకు మద్దతుగా తరలిన కార్మికులు



**ప్రజాపక్షం/గుండాల;** విద్యుత్ అర్టిసన్, అన్‌మ్యాన్డ్ మరియు పీస్ రేటు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ అర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం నుండి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం గుండాల మండలం కేంద్రం నుండి మండల జేఏసి నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో కార్మికులు మద్దతుగా జిల్లా కేంద్రానికి బయలుదేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా అర్హతల ఆధారంగా అర్టిసన్ ఉద్యోగుల కన్వర్షన్ చేయాలని, అర్టిసన్‌లకు ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, టిజిఎన్‌పిడిసిఎల్ మరియు టిజిఎస్‌పిడిసిఎల్‌లలో అన్ మ్యాన్డ్ వర్కర్లను అర్టిజన్లుగా విలీనం చేయాలని, జివో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని, 2026పీఆర్సీ అమలు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో దశరథ, పరశురాములు, నాగయ్య, మల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## అభివృద్ధి నిధి దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో నివసిస్తున్న అర్హులైన షెడ్యూల్డ్ కులముల సహకార అభివృద్ధి నిధి కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి చంద్ర శేఖర్ కోరారు . 2025/26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ పథకంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.దరఖాస్తులు ఈనెల 8,నుంచి16 వరకు స్వీకరించబడతాయని పేర్కొన్నారు.అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు 70 శాతం వరకు సబ్సిడీతో గరిష్టంగా రూ. 2.40 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ నిధిని వ్యవసాయ పరికరాలు,చిన్న వ్యాపారాలు, వృత్తి ఆధారిత పనులకు అవసరమైన పరికరాల కొనుగోలుకు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు.అర్హతల విషయానికి వస్తే,అభ్యర్థులు సంబంధిత జిల్లా పరిధిలో నివసిస్తూ నిర్దిష్ట ఆదాయ పరిమితిలో ఉండాలి. సంబంధిత వృత్తిలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. అదనంగా, వికలాంగులకు 5 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించబడింది.దరఖాస్తు సమయంలో అవసరమైన పత్రాలను సమర్పించాలని అధికారులు సూచించారు.మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.జిల్లాలోని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## బాల్యవివాహాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని నరసింహుల గూడెంలో గురువారం బాల్యవివాహాల నివారణ,బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిస్క అరుణ శ్రీశైలం పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల ముఖ్యంగా బాలికలు తీవ్ర ఆరోగ్య సమస్యలువిద్యాభంగం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి,అంగన్‌వాడీ టీచర్ స్వరాజ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## అంబాల గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అంబాల గ్రామంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి డా. ప్రవీన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ మెగా ఉచిత హెల్త్ క్యాంపును సర్పంచ్ జక్కుల రాణమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో బిపి, షుగర్, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరం అయిన వారికి ఉచితంగా మందులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీసు ప్రశాంత్‌గౌడ్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరని పొందాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని పెండ్లిపాకుల గ్రామ పంచాయతీ శివారులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్‌తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మద్దతు ధర పొందాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండలంలోని చౌల్లరామారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంబించి మాట్లాడారు. ధాన్యం నిర్వహాకులు రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని తూకంలో తేడా ఉండవద్దని మ్యాచర్ వచ్చిన వడ్లను వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని కోరారు ఎక్కువ ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తేవాలని చెప్పారు .కోటమర్తి ,అడ్డగూడూరు, ధర్మారం, డి రేపాక గ్రామాల్లో అధికారులు సర్పంచ్ ఉపసర్పంచ్ లచే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, పిడి నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జోజి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## అన్నప్రసన్న కార్యక్రమం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలోని అంగన్వా డి సెంటర్ 1లో అంగన్వాడి టీచర్ ఉగ్గే నాగమ్మ అధ్యక్ష తన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం పారిజాతకి అన్నప్రసన్న కార్యక్రమం మల్లె పూల మోక్ష శ్రీ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తల్లులకు సరైన పోషకాహారం గురించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. పిల్లలకు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ చిన్నం చిత్తరంజన్, ఏఎన్ఎం మమత, నీడ్స్ మంచి పరిసరాల విద్యాభివృద్ధి అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, ఆశా కార్యకర్తలు కె.పద్మ, కె.భాగ్యమ్మ పాల్గొన్నారు.

## పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వేసవి కాలంలో ఒంటి పూట బడులకు బదులుగా రెండు పూటల విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం తెలంగాణ జాగృతి నియోజకవర్గ స్టూడెంట్ కన్వీనర్ కర్నకంటి రజిని కాంత్ మండల విద్యాశాఖ అధికారి రమావత్ నాగేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. రజిని కాంత్ మాట్లాడుతూ రెండు పూటల విద్యార్థులకు తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రెండు పూటల తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



## తీరిన నీటి సమస్య

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నీటి సరఫరా సరిగా లేకపోవడంతో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్ ఈ సమస్యను స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే,సుమారు రూ.1.50 లక్షల వ్యయంతో 5హెచ్‌పీ మోటర్ పంప్‌ను శుక్రవారం హాస్పిటల్‌కు అందజేశారు.ఈ మోటర్ పంప్‌ను స్థానిక సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, హాస్పిటల్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మెంబర్లతో పాటు హాస్పిటల్ సిబ్బంది హెడ్ సిస్టర్ లలిత,శ్రీదేవి,అనురాధ,జ్యోతి, ఆరోగ్య మిత్ర గిరి,యాదయ్య పాల్గొన్నారు.

## యువకుడి మరణంతో విషాదం

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం గాగిళ్లపురం గ్రామానికి చెందిన మావిళ్ళ కొండల్ (27) లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం పల్లి లోడుతో సిద్దిపేటకు బయలు దేరిని కొండల్ నిద్ర మత్తు వస్తుందని తోటి వ్యక్తి చెప్పేలోపే లోటి నుండి నురుగు రావడం గమనించిన తోటి వ్యక్తి వెంటనే దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్ళగా డాక్టర్ పరిశీలించి కొండల్ మృతి చెందాడని తెలిపారు. కొండల్‌కు భార్య, కొడుకు ఉన్నారు. కొండల్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## ఎంఎల్‌ఏకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు పల్లివాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, మాజీ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి, మాజీ సర్పంచ్ కడారి సత్తయ్య, గ్రామశాఖ అధ్యక్షులు మేకల మల్లేష్, వార్డు మెంబెర్స్ కర్రే లావణ్య స్వామి, జనపాల కవిత, దుర్గేష్, శిరీషాల సోమలక్ష్మి పాల్గొన్నారు.

## పట్టుదలతోనే సాధ్యం

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలలో అటెండర్‌గా ఉద్యోగం ప్రారంభించి పట్టుదలతో అకుంఠిత దీక్షతో సేవా నిరతితో అంచెలంచెలుగా పైకి ఎదుగుతూ అదే మండలంలో నేడు తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తుండటం ఆదర్శనీయమని కోదాడ బిసి సంఘం నాయకులు ఆర్.కృష్ణయ్య అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం తహసిల్దార్ సూరయ్యను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం మండలంలోని నారాయణపురం గ్రామలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నడిగూడెం తహసిల్దార్ సూరయ్య, ఆర్ఐ గోపాలకృష్ణ, సర్పంచ్ అట్లూరి పుష్పావతి నగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యవారం కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ అవగాహన రెడ్ రన్‌ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై సరైన అవగాహన కల్పించి వ్యాధి వ్యాప్తి విధానాలైన రక్త మార్పిడి, సూదులు/సిరంజీలు, తల్లి నుండి పిల్లలకు సోకకుండా గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సమాజానికి తెలియజేయడం అవసరమన్నారు. ఈ విషయాల గురించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితోపాటు పారామెడికల్ విద్యార్థినీలు, ప్రజాప్రతినిధులు, మీడియా విస్తృతముగా అవగాహన కల్పించి వ్యాధి వ్యాప్తిని నివారించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటూ వ్యాధికాకున్నా, అంటించుకునే వ్యాధి అన్నారు. లైంగిక సంబంధాల వలన సంక్రమించే అవకాశం ఉన్నందున సురక్షితమైన ప్రక్రియలను వాడుకోవాలన్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ గురురాజ్ నేతృత్వంలో 52 మందికి పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ షఫీఉల్లా, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి, డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని వినతి



**ప్రజాపక్షం/కోదాడ :** రవాణ రంగంపై మోయలేని భారంగా మారిన రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేసి తమను అదుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని కోరారు. గురువారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేయి రూపాయల విలువ చేసే రేడియం స్టిక్కర్లను ప్రభుత్వం క్యూఆర్‌కోడ్‌ల పేరిట ఐదు నుంచి ఆరు వేల రూపాయలు వసూలు చేయడంతో అన్ని వాహనాల యాజమానులతో పాటు ముఖ్యంగా లారీ యాజమానులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రేడియం స్టిక్కర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తనవంతు కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, నర్సయ్య, పెద్ది అంజయ్య, దొంగరి శ్రీను, గౌస్, చంద్రమౌళి, బాబా పాల్గొన్నారు.

## 12 లక్షలు ఆర్థిక సహాయం తక్షణమే అందించాలి..



**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయ హస్తం ద్వారా రూ.12 లక్షలు ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు పరచుట కొరకు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో జిల్లా తరపున భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో హామీల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.15 వేల కోట్లు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. విద్యా హక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థలలో 25 శాతం ఉచిత విద్యను ప్రభుత్వం కచ్చితంగా అమలు అయ్యేటట్లు చూడాలన్నారు. వీటితో పాటు పారిశుద్ధ్య కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారికి రూ.20 వేలు కనీస వేతనం ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అసెంబ్లీలో ప్రస్తావించి దళితుల అభివృద్ధికి సహకరించగలరని జిల్లా కమిటీ పక్షాన విజ్ఞప్తి చేశాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కూరెళ్ల రమేష్ మాదిగ, రాష్ట్ర యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాశగల్ల రమేష్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఉప్పలయ్య, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘీ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వేసవికాలపు అమృతపు చుక్క చలివేంద్రం




**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** పేదల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తహసిల్దార్ రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భగవాన్ శ్రీ రామదూత స్వామి వారి దివ్య ఆశీస్సులతో సేవకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానమిన్న అనే విధంగా ఎండకాలంలో దాహార్తులకు దాహన్ని తీర్చటం అమృత చుక్కలు అందించినట్టే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, అధిక సంఖ్యలో స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ప్రియుని ఇంటి ఎదుట మౌనపోరాటం



**ప్రజాపక్షం/మోతె :** ప్రేమ పేరుతో గర్భవతిని చేసి మోసం చేయడంతో తనకు న్యాయం చేయాలంటూ ప్రియుడి ఇంటి ముందు యువతి మౌన పోరాటం చేస్తున్న సంఘటన గురువారం మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ఉర్లుగొండ గ్రామానికి చెందిన కోళ్ల వీరభద్రం పద్మల కుమారుడు కోళ్ళ సాగర్ తనను పెండ్లి చేసుకుంటానని కల్లిబొల్లి మాటలు చెప్పి తనను ప్రేమ పేరుతో గర్భవతిని చేసి పెండ్లి చేసుకోకుండా మోసం చేశాడని తెలిపారు. ఇదే విషయమై గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించినప్పటికి సమస్య పరిష్కారం కాలేదని ప్రస్తుతం తాను 5 నెలల గర్భవతిని అని వివరించింది. తనకు న్యాయం జరిగేంత వరకు మౌన పోరాటం చేస్తానని తెలిపింది.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని శోభనాద్రిపురం గ్రామ శివారులో ఉన్న మూసి వాగు నుండి అక్రమంగా, దొంగతనంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం తెలుసుకున్న రామన్నపేట ఎస్సై డి.నాగరాజు తమ సిబ్బందితో కలిసి శోభనాద్రిపురం గ్రామ శివారు దగ్గరకు వెళ్లి చూడగా అక్కడ మూడు(3) ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్‌లు ఉన్నాయని గమనించి, వాటి అనుమతుల గురించి అడుగగా వారి దగ్గర ఎటువంటి ఇసుక రవాణా అనుమతులు లేకపోవడంతో వారిని విచారించగా వారు ఇదే గ్రామానికి చెందిన ముక్కముల శ్రీశైలం, ఎరుకట్ల స్వామి మరియు బోడిగే మధు అని నిర్ధారించుకొని, వెంటనే కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కూలీ డబ్బులను చెల్లించాలి



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించి పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకునే ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే దిశగా ప్రయత్నిస్తుందని అన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా కూనూరు సుష్మ, కార్యదర్శిగా గాదె లావణ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, జన హృదయనేత వేముల వీరేశం ప్రభుత్వం విప్‌గా నియమించిన శుభసందర్భంగా జిల్లా నాయకులు పూస బాలకిషన్, ఇంద్రపాలనగరం కాంగ్రెస్ నాయకులు జిల్లాల శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు బాలరాజు యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యేకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# చంద్ర రాజేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేద్దాం





**ప్రజాపక్షం/మోటకొండూర్ :** భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో అలుపెరగని పోరాటాల యోధుడు చంద్ర రాజేశ్వరరావు అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన మోటకొండూర్ మండల కేంద్రంలోని రెడ్డిగట్టు శేషయ్యనగర్‌లో చంద్ర రాజేశ్వర రావు 33వ వర్ధంతి సందర్భంగా మండల కార్యదర్శి గాదేగాని మానిక్యంతో కలిసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు(విప్లవ జోహర్లు)అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహాయ కార్యదర్శి పట్టణ కార్యదర్శి ఆలేటి బాలరాజు, సహాయ కార్యదర్శులు బీరకాయల మధు, జీ జీవులికపల్లి పాండు, మండల కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేశ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పితామహులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 33వ వర్ధంతి భువనగిరిలోని పూలే విగ్రహం ముందు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి ముస్తఫా, లింగాల ఆంజనేయులు, ఎం.అశోక్, రాంరెడ్డి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం, దళితులు, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిన ప్రజా నాయకుడు చంద్ర రాజేశ్వరరావు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ అన్నారు. గురువారం చంద్ర రాజేశ్వరరావు 32వ వర్ధంతి సందర్భంగా భువనగిరిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు వల్దస్ నరసింహ, ఎడ్ల వెంకటేష్, చందు, రాములు, రామకృష్ణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.






## సిపిఐని ఆదరించండి

**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని, అన్ని వర్గాల ప్రజలు సిపిఐకి మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురిజ రామచంద్రం కోరారు.గురువారం మండలంలోని చెల్లేడు గ్రామంలో సిపిఐ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆర్థికంగా బలపరచేందుకు విరాళాలు సేకరించారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,మండల కార్యవర్గ సభ్యులు వనం వెంకన్న,శాఖా కార్యదర్శి బైరుగొండ వెంకన్న,వార్డు మెంబర్ పగిళ్ల రమేష్,యూత్ నాయకులు వనం నరేందర్,గూడపు వెంకన్న, బుడిగపాక బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## బర్రెను ఢీ కొట్టి నిలిచిన పల్నాడు సూపర్ ఫాస్ట్ రైలు

**ప్రజాపక్షం/తిప్పర్తి :** బర్రెను ఢీకొని 20 నిమిషాల పాటు పల్నాడు సూపర్ ఫాస్ట్ రైలు ఆగిన సంఘటన గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని తిప్పలమ్మ గూడెంలో చోటుచేసుకుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పలమ్మ గూడెం ఎల్ సి గెట్ 56 దగ్గర గుంటూరు నుండి వికారాబాద్ వెళ్తున్న బండి నెంబర్ 12 74 7 పల్నాడు సూపర్ ఫాస్ట్ రైలు తిప్పలమ్మ గూడెం దగ్గరికి రాగానే ఢీ కొట్టింది దీంతో బర్రె రైలు కింద పడడంతో దానిని తొలగించేందుకు 20 నిమిషాలు సమయం పట్టింది అనంతరం రైలు తిరిగి వికారాబాద్ బయలుదేరినట్టు రైల్వే మాస్టర్ రవి తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదలకు ప్రభుత్వం అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలోని వీటీ టెంపుల్ వద్ద ఐదు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఆటోలో అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోని బియ్యాన్ని స్వాదీనం చేసుకోని పట్టుబడిన ఆటోతోపాటు రవాణా చేస్తున్న గుండెబోయిన సింహాద్రి, ముడి నాగయ్యలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## డంపింగ్‌యార్డులో పర్యటన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని డంపింగ్ యార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ డంపింగ్ యార్డుల నిర్వహణలో ఆధునీక పద్దతులు ప్రవేశపెట్టిందన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య అధికారులు, ఉద్యోగులు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, తడి, పొడి చెత్త వేరు చేసి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త నుంచి తయారు చేసిన ఎరువులు విక్రయించినా, యార్డు నిర్వహణ చేపట్టిన ప్రైవేట్ ఏజెన్సీలు చెల్లించే నిధులు మున్సిపాలిటీ ఖాతాల్లో జమ చేయాలన్నారు. మున్సిపల్ డీఈ వెంకన్న, పర్యావరణ అసిస్టెంట్ శ్వేత పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**ప్రజాపక్షం/తుంగతుర్తి :** గ్రామాల్లోని రైతుల ప్రయోజనాల కోసమే గోదాముల నిర్మాణం ప్రభుత్వం చేపట్టినట్లు, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మండలంలోని వెలుగుపల్లి గ్రామ శివారులో గల రుద్రమ్మ చెరువు వద్ద రూ.10కోట్ల వ్యయంతో నూతన గిడ్డంగులు ఏర్పాటు కార్యక్రమంలో భూమిపూజ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చివ్వెంల/సూర్యాపేట రూరల్ :** చివ్వెంల మండలంలోని రాంకోటితండ, సూర్యాపేట మండలంలోని రాయినిగూడెంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కె. సీతారామారావు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల తహశీల్దార్ చంద్రశేఖర్, సూర్యాపేట తహశీల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిప్పర్తి :** మండలం కేంద్రంలోని ఐకేపీ మహిళా సంఘబంధల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ రాచకొండ రామకృష్ణ. సర్పంచ్ బద్దం రజిత సుధీర్‌లు ప్రారంభించారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని బి.అన్నారం గ్రామంలో స్తానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ సారెడ్డి అరుణశ్రీ నివాస్‌రెడ్డితో కలిసి తహసీల్దార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.కృష్ణానాయక్, పీఏసీఎస్ చైర్మన్ అంబటి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ బచ్చలకూరి రామయ్య, సీఈవో పడిగపాటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



## నిజాయితీకి నిలువుటద్దం నర్రా రాఘవరెడ్డి



**ప్రజాపక్షం/చిట్యాల:** నీతి, నిజాయితీలకు నిలువుటద్దంగా, ప్రజలకు నిస్వార్ధ సేవలందించిన ప్రజా నాయకులు కామ్రేడ్ నర్రా రాఘవరెడ్డి అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. దివంగత రాఘవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ఆయన శిలా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షపాతిగా అసెంబ్లీలో తన వాణిని పాలకులకు వినిపించిన రాఘవరెడ్డి లాంటి నాయకులు కరువయ్యారని అన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన జెండాను మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మల్లు లక్ష్మి, తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి అయిలయ్య, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండలో డా. బిఆర్ అంబేద్కర్ 135వ నియోజకవర్గ స్థాయి జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశాన్ని గురువారం దేవరకొండ తహశీల్దార్ కార్యాలయంలో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. 2026 ఎప్రిల్ 14న నిర్వహించబోయే నియోజకవర్గ స్థాయి జయంతి వేడుకల ఏర్పాట్లపై తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమీక్ష జరిగింది. ఈసందర్భంగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కరుణశ్రీ, సిఐ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌లు పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ జయంతి వేడుకలను నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు నాగరాజు, పుల్య, పరంజ్యోతి, దిలీప్, పవన్‌పాల్గొని విద్యార్థి వసతి గృహాల్లో నిర్వహించబోయే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

## బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/డిండి;** తెలంగాణ రాష్ట రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సినియర్ నాయకుడు, దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌కు రాష్ట మంత్రి వర్గంలో చోటు కల్పించాలని యువజన కాంగ్రెస్ రాష్ట ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి తిరుపతినాయక్ అన్నారు. గురువారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ, సామాజిక న్యాయం పాటించే క్రమంలో దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌ను మంత్రి వర్గంలోకి తీసుకోవడం అత్యంత అవసరం అని అభిప్రాయపడ్డారు. ఎంపిటిసిగా ప్రస్థానాన్ని ప్రారంభించి మార్కెట్ కమిటి చైర్మన్‌గా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా జిల్లా అభివృద్దిలో కీలక పాత్ర పోషించారని ఆమె గుర్తుచేశారు.

## నూతన పారిశుధ్య వాహనం ప్రారంభం

**ప్రజాపక్షం/తిప్పర్తి:** గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచేందుకు తిప్పర్తి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతన పారిశుధ్య వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనాన్ని గ్రామ సర్పంచ్ బద్దం రజిత సుధీర్ ప్రారంభించారు.గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ త్రిపుర సుందరి దేవి (తిప్పల) ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయ కొట్టి వాహనాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య,ఉపసర్పంచ్ నూకల దేవకమ్మ సైదులు,వార్డు సభ్యులు లవిశెట్టి కలమ్మ, నల్పరాజు సందీప్,వంగూరి సుజాత,పొలగొని సర్వయ్య,తుమ్మల నాగరాజు,కిన్నెర రవి,వల్లపురెడ్డి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.